గుట్టలో వైభవంగా తిరువీధి సేవోత్సవం

నిత్య తిరుకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, నవంబర్ 5 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి తిరువీధి సేవోత్సవం అత్యంత వైభవంగా సాగింది. మంగళవారం సాయంత్రం స్వామి, అమ్మవార్లను దివ్య మనోహరంగా అలంకరించి.. స్వామివారిని గరుఢ వాహనంపై, అమ్మవారిని తిరుచ్చి వాహనంపై వేంచేపు చేసి ఊరేగించారు. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. తిరువారాధన, ఉదయం ఆరగింపు జరిపి స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. నిజరూప దర్శనంలో స్వయంభూ నారసింహస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయ ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం జరిపిన అర్చకులు ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి గజ వాహనంపై వేంచేపు చేసి కల్యాణోత్సవ సేవను జరిపారు. ప్రధానాలయ ముఖ మండపంలో స్వామివారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా సువర్ణపుష్పార్చన జరిపించారు. బంగారు పుష్పాలతో దేవేరులకు అర్చించగా భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం స్వామివారికి దర్బార్ సేవ అత్యంత వైభవంగా చేపట్టారు. రాత్రి ప్రధానాలయ ముఖ మండపంలో ప్రతిష్ఠామూర్తులకు తిరువారాధన, సహస్రనామార్చన జరిగాయి. పాతగుట్టలో స్వామివారికి నిత్యారాధనలు అత్యంత వైభవంగా సాగాయి. క్షేత్రపాలకుడైన ఆంజనేయస్వామికి ఆకుపూజ ఘనంగా జరిగింది. ప్రధానాలయంతోపాటు విష్ణుపుష్కరిణి చెంతన గల ఆంజనేయస్వామికి పంచామృతాలతో అభిషేకం చేసి పూలమాలలతో అలంకరించారు. వెయ్యి తమలపాకులతో సహస్రనామార్చన జరిపి, వడపప్పు, బెల్లం నైవేద్యంగా సమర్పించారు. కార్తీక మాసం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు. మహిళలు తెల్లవారుజాము నుంచే దీపారాధనలో పాల్గొన్నారు. నాగులచవితి సందర్భంగా మొదటి ఘాట్ రోడ్డు వద్ద ఉన్న పుట్టలో మహిళలు పాలు పోసి పూజలు నిర్వహించారు. మణవాళ మహాముని తిరునక్షత్రోత్సవ వేడుకలు ఘనంగా సాగాయి. స్వామివారు, ఆళ్వారులను దివ్య మనోహరంగా అలంకరించి పురప్పాట్ సేవను నిర్వహిచారు. దివ్యప్రబంధ పఠనాలను పఠించి తొళక్కం నిర్వహించారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ.14,42,089 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ భాస్కర్ రావు తెలిపారు.

బీఆర్ఎస్ నేత మృతికి మాజీ ఎమ్మెల్యే సునీత సంతాపం

సత్తిరెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సునీతామహేందర్‌రెడ్డి

తుర్కపల్లి, నవంబర్ 5 : మండలంలోని మంచిరోణిమామిళ్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తుమ్మల సత్తిరెడ్డి సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం నిర్వహించిన ఆయన అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి పాల్గొని నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన బీఆర్ఎస్ నాయకుడు పుల్లెల భాస్కర్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆమె వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రాంచంద్రారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కొండ్రా ముత్యాలు, మాజీ ఎంపీటీసీలు పలుగుల నవీన్‌కుమార్, గిద్దె కర్ణాకర్, బీఆర్ఎస్ మండల సెక్రటరీ జనరల్ శ్యాగర్ల పరమేశ్‌యాదవ్, నాయకులు శ్రీశైలం, భాస్కర్‌నాయక్, యాకూబ్, ఓంకార్, ఐలేశ్, శ్రీకాంత్, శ్రీనివాస్, యాదగిరి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్ పరామర్శ

యాదగిరిగుట్ట : మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజును పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్

యాదగిరిగుట్ట, నవంబర్ 5 : యాదగిరిగుట్ట మున్సిపల్ వైస్ చైర్మన్ మేడబోయిన కాటంరాజు తండ్రి కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మంగళవారం కాటంరాజును మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చాడు. ఆయన వెంట గౌడ సంఘం అధ్యక్షుడు కోల వెంకటేశ్, బీఆర్ఎస్ ఆలేరు పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశ్‌గౌడ్, రమేశ్, సంతోష్ ఉన్నారు.

ఆలేరు టౌన్ : పట్టణంలోని కేసీఆర్ కాలనీకి చెందిన గట్టు కమలమ్మ ఇటీవల ఆకస్మికంగా మృతిచెందారు. మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్ కమలమ్మ అల్లుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆడెపు బాలస్వామిని, 9వ వార్డు అధ్యక్షుడు గట్టు రాజును పరామర్శించి సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం గౌడ్, మాజీ సర్పంచులు తోట కూరి బీరప్ప, మల్లేశ్, రాంరెడ్డి, నాయకులు వెంకటేశ్, శ్రీనివాస్, సంతోష్, అజయ్, శ్రీధర్, గోరెమియా, మల్లేశ్ పాల్గొన్నారు.

ఆలేరు రైల్వే అండర్ పాస్ నిర్మాణం పూర్తి చేయాలి

- ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ వీరేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ కన్వీనర్ వీరేశం

ఆలేరు టౌన్, నవంబర్ 5 : ఆలేరు రైల్వే అండర్ పాస్ నిర్మాణం పూర్తి చేయాలని రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసునూరి వీరేశం అన్నారు. ఆలేరులో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలేరు రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించి ఆరు సంవత్సరాలు కావస్తున్నా పూర్తి కాలేదన్నారు. తనను గెలిపిస్తే వంద రోజుల్లో పూర్తి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య 11నెలలు గడుస్తున్నా చేపట్టకపోవడం శోచనీయమని పేర్కొన్నారు.

వెంటనే రైల్వే అండర్‌పాస్ నిర్మాణం, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయకపోతే కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో కమిటీ కన్వీనర్ పసునూరి వీరేశం, కో కన్వీనర్ రాచకొండ జనార్దన్, నాయకులు చెక్క వెంకటేశ్, సలీం, రవి, చంద్రశేఖర్, అశోక్, సత్యం, ఉప్పలయ్య, అడివయ్య పాల్గొన్నారు.

'గ్రామీణ ఆటలను ప్రోత్సహించాలి'

ఆత్మకూరు(ఎం), నవంబర్ 5 : గ్రామీణ ఆటలను ప్రోత్సహించాలని ఈశా ఫౌండేషన్ జిల్లా వలంటీర్లు అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో యువజన సంఘాల సభ్యులతో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 16, 17 తేదీల్లో భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న గ్రామోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గ్రామంలోని 13సంవత్సరాలు పైబడిన వారందరినీ ప్రోత్సహించేందుకు పురుషులకు వాలీబాల్, మహిళలకు త్రోబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్ జెన్నాయికోడె నగేశ్, ఈశా ఫౌండేషన్ జిల్లా వలంటీర్లు శషాంక్, మాధవి, స్వప్న, హుషాల్, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, నేతాజీ, శివాజీ యువజన సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు కోరె మల్లేశం, ఎలిమినేటి మురళీకృష్ణ, మజ్జిగ నరేశ్ పాల్గొన్నారు.

11 నుంచి జోనల్ స్థాయి క్రీడాపోటీలు

రాజాపేట, నవంబర్ 5 : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈ నెల 11నుంచి 14 వరకు జోనల్ స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ – 14, 17, 19 విభాగాల్లో నిర్వహించే 9 రకాల క్రీడా పోటీల్లో జోనల్ స్థాయిలోని 13 పాఠశాలల నుంచి 1,105 మంది విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.

నేటి నుంచి ఇంటింటి సర్వే

- సర్వం సిద్ధం చేసిన జిల్లా యంత్రాంగం
- 15రోజుల్లో పూర్తి చేసేలా షెడ్యూల్

భువనగిరి అర్బన్, నవంబర్ 5 : జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే బుధవారం ప్రారంభం కానుంది. ఇందుకోసం జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఆలేరు పట్టణంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, వలిగొండలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, తుర్కపల్లి మండలంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సర్వేను ప్రారంభించనున్నారు. జిల్లాలో 2,47,354 ఇండ్లు ఉండగా.. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఇతర శాఖల సిబ్బందితో కలిపి మొత్తం 1,938 మంది సర్వేలో పాల్గొంటారు. సర్వేలో ప్రధాన, ఉప ప్రశ్నలతో కలిపి మొత్తం 75 అంశాలపై వివరాలు సేకరించి ఏ రోజుకారోజు ఆన్‌లైన్ చేయనున్నారు. ఈ సర్వేను 15 రోజులు నిర్వహించి పూర్తి చేయనున్నారు. ఇప్పటికే మండల, మున్సిపల్ అధికారులు, సర్వేలో పాల్గొనే సిబ్బందికి జిల్లా ఉన్నతాధికారులు అవగాహన కల్పించారు. జిల్లాలో ఉన్న మొత్తం ఇండ్లను 6, 7, 8 తేదీల్లో గుర్తిస్తారు. 9నుంచి ఎన్యూమరేటర్లు క్షేత్ర స్థాయికి వెళ్లి సర్వే చేపడుతారు. సర్వేలో 150 ఇండ్లను ఒక ఎన్యూమరేషన్ బ్లాక్ (ఈబీ)గా తీసుకుంటారు. ఒక్కొక్కరు రోజుకు పది ఇండ్ల చొప్పున 15 రోజుల్లో 150 ఇండ్ల సర్వే పూర్తి చేయనున్నారు. పెరిగిన జనాభా ప్రకారం ఎన్యూమరేషన్ బ్లాక్ లో 250 ఇండ్లు ఉంటే మొదటి 150 ఇండ్లకు ఒకరు, మిగతా వంద గృహాలకు మరో ఎన్యూమరేటర్‌ను నియమించి దీనిని 100/ఏ, 100/బీగా గుర్తిస్తారు. సర్వేకు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు 1,249 మందిని ఎంపిక చేశారు. వీరు ఒక పూట పాఠశాలకు వెళ్లి మధ్యాహ్న భోజనం తర్వాత సర్వేలో పాల్గొంటారు. అంగర్‌వాడీ టీచర్లు, సీఆర్పీలు, వీఓఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖల సిబ్బందితోపాటు సర్వేలో రెగ్యులర్ ఉద్యోగులు పాల్గొంటారు. 2011 జనగణన ప్రకారం జిల్లాలో 1,746 ఎన్యూమరేషన్ బ్లాక్‌లు ఉండగా ప్రస్తుత జనాభా ప్రకారం 1800 బ్లాక్‌లు వచ్చాయి.

పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్ చొప్పున 194 మందిని కేటాయించారు. జిల్లాలోని ప్రతి మండలానికి నోడల్ అధికారిగా ఎంపీడీఓను, ఒక ప్రత్యేక అధికారిని నియమించారు. ఆరు మున్సిపాలిటీలకు మున్సిపల్ కమిషనర్లను నోడల్ అధికారులుగా నియమించారు.

చేనేత సమస్యల పరిష్కారానికి కృషి

- రాష్ట్ర చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజారామయ్యర్

రాష్ట్ర చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజా రామయ్యర్‌కు వినతి పత్రం ఇస్తున్న చేనేత కార్మిక సంఘం ప్రతినిధులు

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 5 : చేనేత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజా రామయ్యర్ అన్నారు. పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మిక సంఘం ప్రతినిధులు మంగళవారం హైదరాబాద్‌లో ఆమెను కలిసి చేనేత సమస్యలపై వినతి పత్రం అందజేశారు. చేనేత మిత్ర పొదుపు పథకం పునరుద్ధరించాలని, చేనేత రుణమాఫీ చేయాలని, ప్రతి నేత కార్మికుడికి వారి అకౌంట్లో రూ.3వేల రూపాయలు వేయాలని అన్నారు. ఎస్‌బీఐ, ఏపీజీవీబీ, కెనరా బ్యాంకుల్లో పొదుపు స్కీమ్ డబ్బులను హోల్డ్‌లో పెట్టి కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. చేనేత సమస్యలపై విన్నవించగా.. పరిష్కారానికి ఆమె సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేశ్, కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, ఉపాధ్యక్షుడు భారత భూషణం, ప్రధాన కార్యదర్శి బొమ్మ హరిశంకర్, ప్రతినిధులు గణేశ్, సూర్యప్రకాశ్, వేణు, శ్యాంసుందర్, శివరాజ్, భాస్కర్, రాజేశ్వరి, హేమలత పాల్గొన్నారు.

మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బీజేపీ ప్రభుత్వం

- సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

మండల మహాసభలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 5 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ దేశ సమైక్యత, సమగ్రతను దెబ్బతీస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. మండలంలోని దోతిగూడెం గ్రామంలో మంగళవారం జరిగిన పార్టీ మండల 8వ మహాసభలో ఆయన మాట్లాడారు. మోదీ ప్రభుత్వం జమిలి ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను కాలరాయాలని చూస్తుందని, ఈ విధానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. మోదీ పాలనలో మహిళలకు భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతున్న సామ్రాజ్యవాదానికి, దేశంలో పెట్టుబడిదారి వ్యవస్థకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, జిల్లా నాయకులు బట్టుపల్లి అనురాధ, గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, నాయకులు విష్ణు, బుచ్చిరెడ్డి, జ్యోతి, రామచంద్రరెడ్డి, రామచంద్రారెడ్డి, మధు, శివ పాల్గొన్నారు.

సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- ఆ పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి

అడ్డగూడూరు, నవంబర్ 5 : వంద సంవత్సరాల సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సీపీఐ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించి భూస్వాముల గుండెల్లో గుబులు పుట్టించిందన్నారు. అడ్డగూడూరులో 600 ఎకరాల భూమిని పేదలకు పంచడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. డిసెంబర్ 30న నల్లగొండలో నిర్వహించే పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు చేడె చంద్రయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్, మండల కార్యదర్శి చేడె భిక్షం పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధే లక్ష్యం : మున్సిపల్ చైర్మన్ రాజు

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న వైర్మన్ రాజు

చౌటుప్పల్, నవంబర్ 5 : పట్టణ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని బంగారిగడ్డ మసీదు పక్కన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డుల్లో సమస్యలుంటే తన దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండీ బాబాషరీఫ్, నాయకులు బొబ్బిళ్ల మురళి, ఎండీ హన్నుబాయ్, వెంకటేశం, యేసు, ఎజాస్ పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి : సైకియాట్రిస్ట్ ప్రీతి స్వరూప్

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 5 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధన కోసం కృషి చేయాలని సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రీతి స్వరూప్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా, క్రమశిక్షణతో, ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ హరిప్రసాద్, చౌటుప్పల్ సబ్ యూనిట్ ఆఫీసర్ మదన్‌మోహన్, మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి, లక్ష్మణ్, సంతోష్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బస్వాపురం ముంపు బాధితులకు పరిహారం అందించాలి

ఏఓ లావణ్యకు వినతిపత్రం ఇస్తున్న బస్వాపురం ముంపు బాధితులు

తుర్కపల్లి, నవంబర్ 5 : బస్వాపురం ప్రాజెక్టు ముంపు బాధితులకు నష్టపరిహారం త్వరగా అందించాలని భువనగిరి ఆర్డీఓ కార్యాలయంలో ఏఓ లావణ్యకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బస్వాపురం ప్రాజెక్టులో రుస్తాపురం రెవెన్యూ పరిధిలోని చోక్లాతండా, చోక్యాతండా, ఆయా గ్రామాల పరిధిలో 241 ఎకరాల భూమి ముంపునకు గురవుతుందన్నారు. నిర్వాసితులమవుతున్న తమకు త్వరగా నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ అసిస్టెంట్ లైన్‌మెన్‌పై దాడి

దవాఖానలో చికిత్స పొందుతున్న వెంకటేశ్

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 5 : విద్యుత్ అసిస్టెంట్ లైన్‌మెన్‌పై దాడి చేసిన సంఘటన మంగళవారం మండలంలోని జగత్‌పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడి వివరాల ప్రకారం.. విద్యుత్ అసిస్టెంట్ లైన్‌మెన్ గగులోతు వెంకటేశ్ మంగళవారం జగత్‌పల్లి గ్రామంలోని బింగి ఈశ్వర్ ఇంటికి మీటర్ రీడింగ్ కోసం వెళ్లాడు. అతడిని ఇంటి ముందు ఉన్న కుక్క కరవడానికి రాగా, తన వద్ద ఉన్న కటింగ్ ప్లేయర్‌తో కొట్టాడు. దాంతో అది అరుస్తూ ఇంట్లోకి వెళ్లగా.. ఇంటి యజమాని ఈశ్వర్ కోపంతో దూషిస్తూ వెంకటేశ్‌పై దాడి చేసి గాయపరిచాడు. బాధితుడిని ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కంచర్ల భాస్కర్‌రెడ్డి తెలిపారు.

కొనసాగుతున్న ఎస్‌జీఎఫ్ క్రీడలు

భువనగిరి అర్బన్, నవంబర్ 5 : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు కొనసాగుతున్నాయి. మంగళవారం బాలికలకు వాలీబాల్ పోటీలు నిర్వహించగా.. ఆలేరులోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల జట్టు ప్రథమ బహుమతి గెలుచుకుంది. వలిగొండలోని మహాత్మా జ్యోతిరావు పూలే కళాశాల జట్టు ద్వితీయ, తెలంగాణ మోడల్ స్కూల్ తుర్కపల్లి బాలికల జట్టు తృతీయ బహుమతి గెలుపొందినట్లు ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ రమణి తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి : తాసీల్దార్

ఆలేరు రూరల్ : మందనపల్లిలో ధాన్యం కొనుగోలు నిర్వాహకులకు సూచనలు చేస్తున్న తాసీల్దార్ అంజిరెడ్డి

ఆలేరు రూరల్, నవంబర్ 5 : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని తాసీల్దార్ అంజిరెడ్డి అన్నారు. మండలంలోని మందనపల్లి, పటేల్‌గూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

మోత్కూరు : మండలంలోని పాలడుగు మత్స్యగిరి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ వల్లపు సైదులు ప్రారంభించారు. సంఘం సీఈఓ సీహెచ్ నర్సింహాచారి, రైతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని పంతంగి, తాళ్లసింగారం, అంకిరెడ్డిగూడెం, గుండ్లబాయి, ఎస్.లింగోటం, నేలపట్ల, మందళ్లగూడెం గ్రామాల్లోని ధాన్యం కోనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. గన్నీ బ్యాగులను అందుబాటులో ఉంచాలని, రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కేంద్రాల ఇన్‌చార్జీలకు సూచించారు. ఆయన వెంట సొసైటీ కార్యదర్శి వై.రమేశ్ ఉన్నారు.

వ్యవసాయ మార్కెట్ సందర్శన

ఆలేరు రూరల్ : స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డును సీపీఎం నాయకులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి దూపటి వెంకటేశ్ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్‌కు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలన్నారు. తరుగు పేరుతో రైతులకు నష్టం చేయవద్దని, గన్నీ బ్యాగులను సరిపడా అందుబాటులో ఉంచాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సుదగాని సత్యరాజయ్య, పిక్క గణేశ్, మిట్ట శంకరయ్య, కారె రాజు, రామచర్ల సిద్ధులు, సోమయ్య పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధే సర్కారు లక్ష్యం

- ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

ఇంద్రపాలనగరం చెరువులో చేప పిల్లలు వదులుతున్న ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు అనిల్‌కుమార్‌రెడ్డి, వేముల వీరేశం, కలెక్టర్ హనుమంతరావు

రామన్నపేట, నవంబర్ 5 : చెరువులే జీవనాధారంగా బతుకున్న మత్స్యకారుల కుటుంబాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన చేప పిల్లలను ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి మండలంలోని ఇంద్రపాలనగరం చెరువులో మంగళవారం వదిలారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా బలపడుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన మూసీ పునరుజ్జీవంతో ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతరావు, డీసీపీ రాజేశ్‌చంద్ర, ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, మత్స్యశాఖ అధికారి రాజారాం, నాయకులు పూస బాలకిషన్, జినుకల ప్రభాకర్, వెంకటరాజిరెడ్డి, నర్సింహారెడ్డి, వెంకటేశం, గోపాల్‌రెడ్డి, ఆంజనేయులు, శంకరయ్య, రమేశ్ పాల్గొన్నారు.

మూసీ నది పునరుజ్జీవనం సీఎం రేవంత్‌రెడ్డితోనే సాధ్యం

పాదయాత్ర ప్రారంభ సభా వేదికను పరిశీలిస్తున్న ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, కలెక్టర్ తదితరులు

వలిగొండ, నవంబర్ 5 : కాలుష్య కాసారంగా మారిన మూసీ నది పునరుజ్జీవనం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని సంగెం గ్రామం వద్ద భీమలింగం కత్వ నుంచి ముఖ్యమంత్రి ఈ నెల 8న చేపట్టే మూసీ పునరుజ్జీవ పాదయాత్ర ఏర్పాట్లను మంగళవారం పరిశీలించారు. ముఖ్యమంత్రి పాదయాత్ర ప్రారంభ స్థలం, సమావేశ ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలని నిర్వాహకులకు స